

అధ్యక్షులు
థామస్ ఎస్. మాన్‌సన్

# అధ్యక్షులు మాన్‌సన్ ధైర్యము కోసం పిలుస్తున్నారు

*దాదాపు ఒక గంట గడుస్తుంది, అయితే మనము ఒకటి లేక మరొక విధమైన ఎంపికలు చేయుటకు పిలవబడుచున్నామని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ గమనించారు.*

*తెలివైన ఎంపికలు చేయుటకు, మనకు ధైర్యము అవసరమని ఆయన సలహా ఇచ్చారు—"వద్దు అని చెప్పుటకు ధైర్యము, అవును అని చెప్పుటకు ధైర్యము. నిర్ణయాలు గమ్యమును నిర్ణయిస్తాయి."[1]*

*క్రింది సారాంశములందు, కడవరి దిన పరిశుద్ధులు సత్యము మరియు నీతి కొరకు నిలబడుటకు, వారు విశ్వసించు దానిని కాపాడుటకు, మరియు నిత్య విలువలు, సూత్రములను తిరస్కరించు లోకమును ఎదిరించుటకు ధైర్యము అవసరమని వారికి అధ్యక్షులు మాన్‌సన్ గుర్తు చేయుచున్నారు.*

*"ధైర్యము కొరకు పిలుపు నిరంతరము మనలో ప్రతిఒక్కరికి వచ్చును," ఆయన అన్నారు. "అది ఎల్లప్పుడు ఆవిధంగా ఉన్నది, మరియు అది ఎప్పటికీ ఆవిధంగా ఉండును."[2]*

## ధైర్యము దేవుని యొక్క అనుమతిని తెచ్చును

"మనమందరము భయమును ఎదుర్కొంటాము, ఎగతాళి అనుభవిస్తాము, మరియు వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాము. మనమందరము—ఏకాభిప్రాయమును లెక్కచేయకుండుటకు, సూత్రము కొరకు నిలబడుటకు ధైర్యము కలిగియుందుము గాక. రాజీ కాదు, ధైర్యము, దేవుని అనుమతిగల చిరునవ్వును తెచ్చును. సాహసముగా చనిపోవుటకు సమ్మతిగా మాత్రమే కాదు కాని మర్యాదగా జీవించుటకు తీర్మానముగా కూడా భావించినప్పుడు ధైర్యము జీవిస్తున్న మరియు ఆకర్షిణీయమైన సుగుణముగా మారును. మనము జీవించాల్సినట్లుగా జీవించుటకు ప్రయాసపడుతూ, మనము ముందుకు కదిలినప్పుడు, మనము నిశ్చయముగా ప్రభువు నుండి సహాయము పొందుతాము మరియు ఆయన మాటలందు ఓదార్పును కనుగొంటాము."[3]

## ధైర్యముతో ఎదిరించుము

"సహించుట అనగా అర్థమేమిటి? ఈ వివరణను నేను ప్రేమిస్తున్నాను: ధైర్యముతో పోరాడుట. విశ్వసించుటకు మీకు ధైర్యము అవసరము కావచ్చు; మీరు విధేయులైనప్పుడు కొన్నిసార్లు అది ఆవశ్యకమైనది. ఈ మర్త్య ఉనికిని మీరు వదిలి వెళ్ళినప్పటి దినము వరకు మీరు సహించినప్పుడు అది నిశ్చయముగా అవసరమగును."[4]

## సత్యము కొరకు నిలబడుటకు ధైర్యము కలిగియుండుము

"సత్యము మరియు నీతి కొరకు స్థిరముగా నిలబడుటకు మీరు ధైర్యము కలిగియుందురుగాక. నేటి సమాజములోని ధోరణులు ప్రభువు మనకిచ్చిన విలువలు మరియు సూత్రములనుండి దూరముగా

ఉన్నవి కనుక, మీరు విశ్వసించు దానిని కాపాడుటకు మీరు దాదాపుగా నిశ్చయముగా పిలవబడతారు. మీ సాక్ష్యము యొక్క వేర్లు స్థిరముగా నాటబడితే తప్ప, మీ విశ్వాసమును సవాలు చేయు వారి ఎగతాళిని ఎదిరించుటకు మీకు కష్టమైనదగును. స్థిరముగా నాటబడినప్పుడు, సువార్తను గూర్చి, రక్షకుని గూర్చి, మరియు మన పరలోక తండ్రిను గూర్చి మీ సాక్ష్యము మీ జీవితకాలమంతటా మీరు చేయు సమస్తమును ప్రభావితం చేయును."[5]

### మనకు ఆత్మీయ మరియు నైతిక ధైర్యము అవసరము

"టెలివిజనులో, సినిమాలలో, మరియు ఇతర మీడియాలో (నేడు) చిత్రీకరించబడిన సందేశములు మన పిల్లలు హత్తుకొని ప్రియమైనదిగా పట్టుకోవాలని మనము కోరు దానికి తరచుగా వ్యతిరేకంగా ఉన్నాయి. వారు ఆత్మ మరియు సిద్ధాంతమునందు బలముగా ఉండటను బోధించుట మాత్రమే కాదు కాని వారు ఎదుర్కొను బాహ్య శక్తులను లక్ష్యపెట్టకుండా ఆవిధంగా నిలిచియుండుటకు సహాయపడుట మన బాధ్యత. దీనికి మన వంతు సమయము మరియు ప్రయత్నము అవసరము—మరియు ఇతరులకు సహాయపడుటకు బదులుగా, మనము ప్రతీవైపు చూచు చెడును ఎదిరించుటకు ఆత్మీయ మరియు నైతిక ధైర్యము మనకవసరము."[6]

### మనము ఎప్పటికీ ధైర్యముగా ఉందుముగాక

"ప్రతీరోజు జీవించుటను మనము కొనసాగించినప్పుడు, మన విశ్వాసము సవాలు చేయబడుట దాదాపు అనివార్యమైనది. కొన్నిసార్లు మనము ఇతరుల చేత చుట్టబడుటను మరియు అయినప్పటికిని అంగీకారమైనది ఏది మరియు కానిది ఏదను దాని గురించి అల్పసంఖ్యలో నిలబడుట లేక ఒంటరిగా నిలబడుట కూడ మనకై మనము కనుగొనవచ్చు. . . .

"మనము విశ్వసించు దాని కొరకు నిలబడుటకు మనము ఎల్లప్పుడు ధైర్యముగా మరియు సిద్ధపడియుందుము గాక, మరియు ప్రక్రియలో మనము ఒంటరిగా నిలబడవలసిన యెడల, వాస్తవానికి మన పరలోకమందున్న తండ్రితో మనము నిలబడినప్పుడు మనము ఎన్నడూ ఒంటరిగా ఉండమను జ్ఞానము చేత బలపరచబడి మనము ఆవిధముగా ధైర్యముగా చేసెదముగాక."[7]


**వివరణలు**

1. Thomas S. Monson, "The Three Rs of Choice," *Liahona,* Nov. 2010, 67, 68.
2. Thomas S. Monson, "The Call for Courage," *Liahona,* May 2004, 55.
3. Thomas S. Monson, "Be Strong and of a Good Courage," *Liahona,* May 2014, 69.
4. Thomas S. Monson, "Believe, Obey, and Endure," *Liahona,* May 2012, 129.
5. Thomas S. Monson, "May You Have Courage," *Liahona,* May 2009, 126.
6. Thomas S. Monson, "Three Goals to Guide You," *Liahona,* Nov. 2007, 118–19.
7. Thomas S. Monson, "Dare to Stand Alone," *Liahona,* Nov. 2011, 60, 67.


### ఈ సందేశమునుండి బోధనలు

రాబోయే వారములో మీరు బోధించువారు ఇంటివద్ద, పనివద్ద, పాఠశాల వద్ద, లేక సంఘము వద్ద—ధైర్యముతో పనిచేయుటకు వారికి అవసరమైన ఒక పరిస్థితిని గూర్చి ఆలోచించుము. వారు భయమును ఎదుర్కొనవచ్చు, సవాలుగల దానిని సహించవచ్చు, వారి నమ్మకాల కొరకు నిలబడవచ్చు, లేక సువార్త యొక్క సూత్రమునకు పూర్తిగా విధేయులగుటకు నిర్ణయించాల్సి రావచ్చు. వారి ఆలోచనలను పంచుకొనుటకు వారిని ఆహ్వానించుము లేక వాటిని వ్రాయుము.

## యువత

# వేరొకరి యొక్క శారా

మెఖాంజీ మిల్లర్ చేత

"నీవెందుకు కాఫీ త్రాగవు?" వంటి సాధారణమైన ప్రశ్నకు జవాబుగా నా నమ్మకాలను ఉపయోగించుటకు కష్టమైనదిగా నేను కనుగొన్నాను. గతములో నేను "చాలా చేదుగా ఉంటుంది," లేక "ఆ రుచి నాకిష్టములేదు," వంటి నెపములను (సాకులు) వెదికేదానిని.

నేను ఎందుకు ఇబ్బందిపడ్డాను? నేను నమ్ము దాని కొరకు నిలబడుటకు నేనెందుకు భయపడుచున్నాను? ఇప్పుడు వెనుకకు చూస్తూ, నేను దేనికి భయపడ్డానో ఖచ్చితంగా నేను గ్రహించలేదు. కాని నెపముల (సాకుల) వెనుక దాక్కోవటం నేను ఆపివేసినప్పుడు ఖచ్చితంగా నాకు గుర్తున్నది.

టెలివిజను ప్రదర్శనలో నేను చూడకూడదని ఎరిగిన ఒక సీరియల్ మనము చూడబోవుచున్నామని, నా ఉన్నత పాఠశాల తరగతిలో ఒకరోజు, ఒక ఉపాధ్యాయుడు ప్రకటించాడు. మిగిలిన విద్యార్థులు ఉత్సాహముతో సంతోషించుచుండగా, నా తరగతి సహవాసి తన చేతిని పైకెత్తి తాను వెళ్ళిపోవచ్చా అని అడిగింది.

ఉపాధ్యాయుడు ఎందుకని అడిగినప్పుడు, శారా వాస్తవమైన విషయముగా జవాబిచ్చింది, "ఎందుకనగా నేను మోర్మన్‌ను మరియు అపవిత్రతగల ప్రదర్శనలను నేను చూడను."

తరగతి యెదుట నిలబడుటకు తన ధైర్యము అద్భుతమైనది. శారాకు ధన్యవాదములు, నేను కూడ నిలబడ్డాను మరియు ప్రదర్శన పూర్తయ్యే వరకు స్పష్టమైన మనస్సాక్షితో బయట వేచియున్నాను.

నేను శాశ్వతంగా మారిపోయాను. విషయమును మార్చుటకు బదులుగా నా నమ్మకాలను గూర్చినేను వివరించుట ప్రారంభించాను. ఫలితంగా, నేను నాయందు విశ్వాసమును కనుగొన్నాను, సంఘము మరియు పాఠశాల ప్రోత్సాహకార్యక్రమాలందు ఎక్కువగా పాల్గొన్నాను.

ఆమె మాదిరి నాకెంత ముఖ్యమైనదో నేను శారాకు ఎన్నడూ చెప్పలేదు, కాని ఆమె విశ్వాసము యొక్క మాదిరిని అనుకరించుటకు నేను ప్రయత్నించాను. దేవుని యొక్క అద్భుతమైన, పరిశుద్ధమైన సంఘ సభ్యురాలిగా ఉండుట ఖచ్చితంగా సిగ్గుపడాల్సిదేమీ కాదని నేనిప్పుడు గ్రహించాను. నా మాదిరి ద్వారా నేను వేరొకరి యొక్క శారాగా ఉండగలనని నేనాశిస్తున్నాను.

***రచయత అమెరికా, యూటాలో నివసించుచున్నారు.***

## పిల్లలు

# లేఖనములందు ధైర్యము

మనము నమ్ము దాని కొరకు ధైర్యము కలిగియుండి నిలబడాలని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ మనకు బోధిస్తున్నారు. ధైర్యము చూపిన జనుల అనేక మాదిరులు లేఖనములో ఉన్నాయి. ప్రతీ పేరు ప్రక్కన లేఖనము చదువుము. ఈ జనులు ఏవిధంగా ధైర్యమును చూపారు మరియు సరియైనదని వారు ఎరిగిన దాని కొరకు నిలబడ్డారు? మీ జవాబులను వ్రాయుము లేక చిత్రమును గీయుము.

దానియేలు (దానియేలు 6:7, 10–23)
ఎస్తేరు (ఎస్తేరు 4:5–14; 5:1–8; 7:1–6)
లేమనీయుడైన సమూయేలు (హీలమన్ 13:2–4; 16:1–7)
జోసఫ్ స్మిత్ (జోసఫ్ స్మిత్—చరిత్ర 1:11–17)

© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *First Presidency Message, April* యొక్క అనువాదము Telugu 12584 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసు క్రీస్తు యొక్క లక్షణాలు: వంచన లేక వేషధారణ లేకుండా

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదవండి మరియు ఏవిధంగా పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకండి. రక్షకుని జీవితము మరియు పాత్రలు అర్థం చేసుకొనుటవలన ఆయనయందు మీ విశ్వాసాన్ని పెంచి, దర్శించు బోధన ద్వారా మీరు కనిపెట్టే వారిని ఏవిధంగా దీవించగలదు? అధిక సమాచారము కొరకు reliefsociety.lds.org వెళ్ళండి.*

రక్షకుని కార్యము యొక్క దశలను తెలిపే దర్శించి బోధించు సందేశముల యొక్క క్రమములో ఇది భాగము.

యేసు క్రీస్తు వంచన మరియు వేషధారణ లేకుండా ఉన్నారని గ్రహించుట ఆయన మాదిరిని వెంబడించుటకు విశ్వాసముగా ప్రయాసపడుటకు మనకు సహాయపడును. పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ జోసఫ్ బి. వర్తలిన్ చెప్పారు (1917–2008): "వంచన చేయుట మోసగించుట లేక దారితప్పించుట. . . . వంచన లేని ఒక వ్యక్తి అమాయకత్వము, నిజాయితీగల కోరిక, మరియు శుద్ధమైన ప్రేరణలను కలిగియున్న వ్యక్తి, అతని జీవితము అతడు (లేక ఆమె) న్యాయబుద్ధిగల సూత్రములకు అనుదిన క్రియలను అనుసరింపచేయు సాధారణమైన అభ్యాసమును ప్రతిఫలించును. . . . సంఘ సభ్యులు వంచన లేకుండా ఉండుట మిగిలిన సమయాలలో కంటె ఇప్పుడు ఎక్కువ ఆగత్యమైనదని నేను నమ్ముచున్నాను ఎందుకనగా లోకములో అనేకులు ఈ సుగుణము యొక్క ప్రాముఖ్యతను స్పష్టముగా గ్రహించుట లేదు."[1]

వేషధారణ గురించి, ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులైన అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ చెప్పారు: "మనలో ఏ ఒక్కరు మనము ఉండాలని ఎరిగినట్లుగా క్రీస్తు వలె లేము. కాని మనము మన పొరపాట్లను మరియు పాపము చేయు స్వభావమును జయించుటకు మనఃపూర్వకముగా కోరుచున్నాము. మన హృదయము మరియు ఆత్మతో మనము యేసు క్రీస్తు యొక్క సహాయముతో సరిగా అగుటకు మనము ఆపేక్షించుచున్నాము."[2]

"మనము మన క్రియలు, మన హృదయముల కోరికలు, మరియు మనము ఏవిధంగా మారామో ఆ ప్రకారము తీర్పు తీర్చబడతాము,"[3] అని మనము ఎరుగుదుము. అయినప్పటికిని పశ్చాత్తాపపడుటకు మనము ప్రయాసపడినప్పుడు, మనము ఎక్కువ శుద్ధులుగా మారతాము—మరియు "హృదయ శుద్ధిగల వారు ధన్యులు; వారు దేవుని చూచెదరు" (మత్తయి 5:8).

అదనపు లేఖనాలు
కీర్తనలు 32:2; యాకోబు 3:17; 1 పేతురు 2:1–2, 22

**లేఖనములనుండి**

చిన్న బిడ్డలు వంచన లేకుండా ఉన్నారు. యేసు క్రీస్తు ఇలా అన్నారు: "చిన్నబిడ్డలను నాయొద్దకు రానియ్యుడి, వారి నాటంకపరచవద్దు; దేవుని రాజ్యము ఈలాంటివారిదే. . . . ఆ బిడ్డలను ఎత్తి కౌగిలించుకొని, వారి మీద చేతులుంచి ఆశీర్వదించెను" (మార్కు 10:14, 16).

క్రీస్తు తన సిలువ శ్రమ తరువాత అమెరికాలోని పిల్లలకు కూడ పరిచర్య చేసెను. జనులు తమ పిల్లలను తీసుకొనిరమ్మని ఆయన వారిని ఆజ్ఞాపించారు మరియు "వారిని ఆయన చుట్టూ నేలపైన క్రింద ఉంచిరి మరియు యేసు మధ్యలో నిలిచెను. . . .

". . . (మరియు) ఆయన కన్నీళ్ళు విడిచెను, మరియు దానికి సమూహము సాక్ష్యమిచ్చిరి, మరియు ఆయన చిన్న పిల్లలను ఒకని తరువాత ఒకని తీసుకొనెను మరియు వారిని ఆశీర్వదించెను మరియు వారి కొరకు తండ్రికి ప్రార్థన చేసెను. . . .

"మరియు వారు కనుగొనుటకు చూడగా వారు తమ కన్నులను పరలోకము వైపు ఉంచిరి మరియు వారు పరలోకములు తెరవబడుటను చూచిరి మరియు అది అగ్ని మధ్యలో

నుండి యైనట్లు పరలోకము నుండి దూతలు దిగి వచ్చుటను వారు చూచిరి; మరియు వారు క్రిందికి దిగి వచ్చిరి మరియు చిన్నవారి చుట్టూ చుట్టుకొనిరి, . . . మరియు దూతలు వారికి పరిచర్య చేసిరి” (3 నీఫై 17:12, 21, 24).

**వివరణలు**


1. Joseph B. Wirthlin, “Without Guile,” *Ensign,* May 1988, 80, 81.
2. Dieter F. Uchtdorf, “Come, Join with Us,” *Liahona,* Nov. 2013, 23.
3. *Handbook 2: Administering the Church* (2010), 1.2.1.


### *దీనిని పరిగణించుము*

*చిన్న బిడ్డలనుండి వంచన లేకుండా ఉండుటను గూర్చి మనమేమి నేర్చుకొనగలము? (లేఖనములకు మార్గదర్శి, “వంచన” చూడుము.)*

© 2015 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: అనువాద ఆమోదము: 6/14. Translation of *Visiting Teaching Message, April 201*5 యొక్క అనువాదము, Telugu. 12584 421.